20.5.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 20, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL. 18


# జమీన్‌రైతు

నోరూరించే ఆంధ్రాభోజనానికి
హోటల్ నాగార్జున
పాండీబజారు-టి.నగర్., మద్రాసు-17.
Phone 445239

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు   జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి,

# రాజుకొంటున్న రాజకీయ కక్షలు!

జిల్లా రాజకీయ సరస్సులో మళ్ళీ రాళ్లు విసిరి కల్లోలం సృష్టించారు. ప్రశాంతంగా వుండిన వాతావరణంలో ఉద్రిక్తత పెంచుతున్నారు. ఏ దుర్ముహూర్తాన ఆనం సంజీవరెడ్డి కోవూరు ఉప ఎన్నికలో మాగుంట సుబ్బరామరెడ్డి వ్యవహార శైలిని విమర్శిస్తూ పత్రికా ప్రకటన చేశారో గాని, అది ఆ రెండు కుటుంబాల మధ్య ఆరని చిచ్చు రగిల్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరువురూ రాజీపడ లేకున్నారు. ఇద్దరిమధ్య శత్రుభావం, ద్వేషం, కక్షలు, ఆవేశకావేషాలు రగులుతున్నాయి. ఒకర్నొకరు రాజకీయంగా దెబ్బతీసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలలో కాంగ్రెస్ పార్టీ అన్యాయంగా హతమారిపోతున్నది.




ఈ పుండు రేపిన "శుభ" సందర్భానికి వార్షికోత్సవమా అన్నట్లు ఆనం కుటుంబంలో అత్యంత ఓకల్ సభ్యుడు, సింహపురి సేవా సమితి కన్వీనర్ శ్రీ ఆనం వివేకానందరెడ్డి నిన్నటి (19తేది) దినపత్రికలో మాగుంట సుబ్బరామరెడ్డిపైన మళ్లీ బురద క్రుమ్మరించారు. నిరుడిదే మే నెల 22తేది సంజీవరెడ్డి గారి ప్రెస్ స్టేట్‌మెంట్ సృష్టించిన సంచలనం కంటె తీవ్రమైనదీ ప్రకటన. మాగుంట కుటుంబీకులు రైలు కట్టకు తూర్పుగా పిడబ్ల్యుడి ఆఫీసు నుంచి కొండాయపాళెం గేటు వరకు 'మినీ నెల్లూరు' వలె నిర్మిస్తున్న ఇళ్ల స్థలాల సమీపాయంలో విపరీతమైన అధికార దుర్వినియోగం జరుగుతున్నదని, స్వలాభం కోసం కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్లు నిర్మిస్తున్నారని టెలిఫోన్ ఎక్ఛేంజిలు, వాటర్ ట్యాంకులు కడుతున్నారని, వివేకానందరెడ్డి ఆరోపించారు. చాలా తీవ్రమైన ఆరోపణ ఇది. సంజీవరెడ్డి ఏడాది క్రితం మాగుంట రాజకీయాలను ఆక్షేపించాడే తప్ప, వ్యాపారాలను ప్రశ్నించలేదు. పూర్తిగా వ్యక్తిగతం వలె కన్పించే ఈ ప్రకటన చేయడానికి వివేకానందరెడ్డి చాలా సాహసించాడనే చెప్పాలి. రాపూరు రాజకీయంలో మాగుంట జోక్యం వల్లే ఆయనిందుకు పూనుకొని వుండాలి.

ఈ రోజు జిల్లాలో ఆనం కుటుంబీకులకు తమదిగా చెప్పుకోదగిన ఒకే ఒక నియోజక వర్గం రాపూరు. గత ఎన్నికల్లో రామనారాయణరెడ్డి ఓడినప్పటికీ, వారి ప్రాబల్యం అక్కడేమాత్రం తగ్గలేదు. అందువల్ల వారినక్కడే అణచి వేయడం పోరాట ధర్మమౌతుందనే వుద్దేశంతో సుబ్బరామరెడ్డి ప్రత్యక్షంగా వేలు పెట్టారు. ఆనం అనుచరులను, వ్యతిరేకులను పేరు పేరునా

## ఆనం, మాగుంట విభేధాలు కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసేట్లున్నాయి!

కొరవ 10 పేజీలో

N నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
బ్రహ్మాదేవం, నెల్లూరు - ఫోను: 22052

1994 సీనియర్ ఇంటర్‌లో స్టేట్ 4 వ ర్యాంక్ మరియు స్టేట్ 7 వ ర్యాంక్ సాధించిన మా కాలేజీ విద్యార్థులకు శుభాకాంక్షలు.


4 వ ర్యాంక్
కె. కృష్ణానందం
H.T. No.542411


7 వ ర్యాంక్
ఎ. అనిల్‌కుమార్
H.T.No. 545135

జూనియర్ క్లాసులు ప్రారంభం: 25.6.94

జూనియర్ ఇంటర్‌లో చేరదలచిన వారు రూ. 25/- M.O. లేదా D.D. పంపి ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ పొందవచ్చును.

N నారాయణ రెసిడెన్షియల్ మహిళా కళాశాల
చింతారెడ్డి పాళెం, నెల్లూరు. ఫోను: 31480

సీనియర్ మరియు జూనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభం: 25.6.94

గ్రూపులు: M.P.C. మరియు Bi.P.C.
మీడియం: జూనియర్ ఇంటర్ E.M. మరియు T.M.
సీనియర్ ఇంటర్ E.M. మాత్రమే

చేరదలచిన వారు రూ. 25/- M.O. / D.D. పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

N నారాయణ రెసిడెన్షియల్ హై స్కూలు
చింతారెడ్డి పాళెం, నెల్లూరు. ఫోను: 31480

క్లాసులు ప్రారంభం: 25.6.94

తరగతులు - 9 మరియు 10 వ తరగతి
మీడియం - T.M. మరియు E.M.

చేరదలచిన వారు రూ. 25/- M.O. / D.D. పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

డైరెక్టర్

## జిల్లావార్తలు

# నీళ్లు లేక కొంత వైరస్ సోకి తక్కినదంతా!

కష్టాలన్నీ ఒక్కసారిగా విడవలూరు రైతును కోరి వరించి క్రుంగదీస్తున్నాయి. ఒక వైపు పైర్లకు నీటి సరఫరా లేక ఎండి పోయి అల్లాడి పోతుంటే, మరో వైపు బ్రతికిన కొద్దిపాటి పైరును వైరస్ తెగులు పీల్చి పిప్పి చేసి పారేసింది. ఈస్టన్ ఛానల్ ద్వారా నీరు సరఫరా అయ్యే చౌకచర్ల, దంపూరు, వావిళ్ల, వరిణి, రామతీర్థం, అన్నారెడ్డి పాళెం, పూటుకూరు, అలగాని పాడు, విడవలూరు గ్రామాల్లోని పొలాల్లో వేసిన రెండో పంట పూర్తిగా ఎండి పోయింది. గత 15 రోజులుగా నీటి సరఫరా లేక పోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందిక్కడ. ఇప్పటికే ఎకరాకు వెయ్యి రూపాయల పైన ఖర్చు పెట్టిన రైతుల్ని ఏం చేయాలో పాలు పోవడం లేదు. గోరు చుట్టు పై రోకటి పోటులా విడవలూరు లోని వరి పైరుకు వైరస్ సోకి మరికొన్ని వందల ఎకరాలు మాడిపోయాయి. కొంత మంది రైతులు పంట నష్టం బీమా చేసి వున్నా ఇన్సూరెన్స్ అధికారులు జిల్లాను యూనిట్‌గా పరిగణించడం వల్ల న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు. జిల్లా కలెక్టర్ 15, 16 తేదీల్లో నీరు లేక ఎండిపోతున్న పొలాలను

> మలమల మాడిపోతున్న విడవలూరు రైతులు

నీటి పారుదల శాఖ వున్నతాధి కారులతో కలిసి పరిశీలించారు. తక్షణ నీటి సరఫరా విషయమై తగిన చర్యలు తీసుకొంటా మన్నారు. ఆయన మాట రైతులనెంత వరకు గట్టెక్కిస్తుందో చూడాలి!

### పెంచలకోన బ్రహ్మోత్సవాలు

రాపూరు మండలం పెనుశిల కోనలో వెలసి వున్న పెనుశిల నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. 21 తేదీ అంకురార్పణ, 22 తేదీ హనుమంత సేవ, 23 తేదీ నృసింహ జయంతి, ఆ రోజే గరుడ సేవ నిర్వహిస్తారు. 24 తేదీ కళ్యాణం, 25 తేదీ వసంతోత్సవం, 26 తేదీతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. వీటిని పురస్కరించుకొని నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, రాజంపేట, కోడూరు, కడప నుండి ప్రత్యేక బస్సులు నడవనున్నట్లు రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ చెప్పారు. పోయినేడు బ్రహ్మోత్సవాలకు మంచి నీటి సదుపాయం లేక ప్రజలు అల్లాడి పోయారు. ఈసారైనా పాలక వర్గం ఆ లోటును సరిదిద్దాలి.

# పొట్లపూడి దేముడికి ఆస్తులెన్ని వున్నా ఆకలి తప్పడం లేదు!

### పూజలకు నోచుకోని పొట్లపూడి దేముడు!

ఆస్తి వున్నా అనుభవించ లేని దుస్థితి పొట్లపూడి చంద్రమౌళీశ్వరుని పరిస్థితి. పొట్లపూడి దేవునికి నిత్య, ధూప, దీప నైవేద్యాలకై 56 ఎకరాల ట్రస్ట్ బీడును రాశారు కనుమూరి సుబ్బారెడ్డి, కోదండ రామిరెడ్డి అనే భక్తులు. ఈ పొలాల పై వచ్చే ఫలింపులో కొంత భాగం వార్షి రాజుపాళెం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కూడా ఖర్చు పెట్టమని రాసిపోయారా దాతలు. తరువాత వచ్చిన ట్రస్టీలు ఆ భూములను అన్యాక్రాంతం చేసేసారు. నిత్య పూజలకు గతి లేక అటు చంద్రమౌళీశ్వరుడు, ఇటు వెంకటేశ్వరుడు ఇద్దరూ దీనంగా వుండి పోతున్నారు. దేముళ్లు సరే ఏమీ చేయడం లేదు, కనీసం దేవాదాయ శాఖ వారైనా ఒకసారి ఈ విషయాన్ని పరిశీలించి దేముళ్లకు విముక్తి కల్గించాలని ప్రజలు కోరుతున్నారు.

### వాకాడు బస్సు డిపో ప్రారంభం

40 లక్షల రూపాయల వ్యయంతో వాకాడులో నిర్మించిన ఆర్టీసి బస్సు డిపోను మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి 18 తేదీ ప్రారంభించారు. పత్రా ప్రకాశ రావు అధ్యక్షత వహించారు. జనార్దన రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బంది ప్రయాణీకుల పట్ల ప్రదర్శిస్తున్న ప్రవర్తన మార్చుకోవాలని సలహా యిచ్చారు. గతంలో ఇండియన్ ఎయిర్ లైన్స్ సిబ్బంది సేవలు సక్రమంగా వుండేవి

కొరవ 8 పేజీలో


ఆరాధ్య! మా తండ్రి గారైన

## అశ్రుతర్పణం శ్రీ పంచాగ్నుల గోపాలకృష్ణయ్య గారు



జననం: 19.12.1914 మరణం: 12.5.1994

12.5.94 తేది గురువారం స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
21.5.94 తేది శనివారం దశహాస్సు, నెల్లూరు పోస్టల్ కాలనీలోని 7వ వీధిలోని 26/357 డోరు నంబరు గల ఇంటి యందు జరుగును.
కాన తెలియజేయడమైనది.

**24.5.94 వైకుంఠసమారాధన**

పంచాగ్నుల వెంకట సుబ్బమ్మ - భార్య

| కుమారులు | కోడళ్లు |
|---|---|
| పంచాగ్నుల వెంకట సుబ్రహ్మణ్యం | కామేశ్వరమ్మ |
| పంచాగ్నుల మహాదేవయ్య | పద్మావతి |
| పంచాగ్నుల ప్రభాకరరావు | స్వరాజ్యం |
| పంచాగ్నుల మురళీకృష్ణ | అలిమేలు |
| పంచాగ్నుల హరిప్రసాద్ | శైలజ |
| కోటరామప్రకాష్ | పద్మావతి |
| అల్లుడు | కూతురు |
| ములుకుట్ల సత్యనారాయణ శర్మ | పద్మావతి |

మరియు మనుమలు, మనుమరాండ్రు, ముని మనుమలు, ముని మనుమరాండ్రు

B.R. Ads.,

# వెంకటరమణుడికి జతౌతున్న నెచ్చెలులు
# సింహపురీయులకు సమర్పిస్తున్న జంట థియేటర్లు

**ఇందిర** మిని
ఎయిర్ కూల్డ్

**పద్మావతి 35**
ఎయిర్ కూల్డ్

**వెంకటరమణ 70**
ఎయిర్ కన్డిషన్డ్
అల్లరిపోలీసు

## ఎన్నార్ సినీ విలాస్




మనసును
మైమరపించే
మెగా సౌండ్ సిస్టం
కళ్లు చెదరగొట్టే
ఫ్లోటింగ్ స్క్రీన్ అమరిక
సంతోషంగా సినిమా
వీక్షించడానికి మీ
కందిస్తున్న ఆధునిక
సౌకర్యాలు.




ఉదయం 12 గంటలకు
ప్రారంభ సినిమా
ష్.. గప్ చిప్
దర్శకుడు: జంధ్యాల

**20 మే 1994 తేది**
**శుక్రవారం శుభప్రారంభం**

ఉదయం 12 గంటలకు
ప్రారంభ సినిమా
జైలరు గారి అబ్బాయి
దర్శకుడు: శరత్

## ప్రేక్షకులే ప్రారంభకులు – ఇదే మా అహ్వానం

అందం, ఆధునికత, నవీన సౌకర్యాలు సమన్వితమైన మా ఎన్నార్ సినీ విలాస్ నిర్మాణానికి తమ సంపూర్ణ సహాయ సహకారము లందిస్తున్న అధికారులకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, స్నేహితులు, శ్రమించి సహకరించిన వారందరికీ మా హృదయ పూర్వక వందనాలు

- ఎన్నార్ ఎంటర్‌ప్రైజస్


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Navagara Paper Products (India) Ltd.